TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 198 | శనివారం 11-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## కువైట్‌లో జులై 19 వరకు పాస్‌పోర్ట్, వీసా సేవలు నిలిపివేత




2లో

## పేపర్లు గాల్లోకి విసిరిన పిటిషనర్..
## సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన!



2లో

## పోలీసులను నమ్మితే..
## నాపైనే నిందలేశారు: 'కరూర్' ఘటనపై విజయ్



కరూర్ తొక్కిసలాట ఘటన కచ్చితంగా రాజకీయ కుట్రేనని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అన్నారు. ఆ ర్యాలీకి ఎక్కువ మంది వచ్చారని తెలిసినా.. నాడు పోలీసులు దాన్ని ఎందుకు మధ్యలోనే రద్దు చేయలేదని ప్రశ్నించారు. తాను పోలీసులను నమ్మితే.. మరణాలకు తననే నిందించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం హోదాలో తొలిసారి కరూర్‌లో పర్యటించిన విజయ్ నాటి ఘటనను గుర్తుచేసుకుంటూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పేజి 2లో ▶

## ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు



- రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు
- రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల సరఫరా
- మార్క్‌ఫెడ్ గోదాముల్లో బఫర్ స్టాక్
- ఎరువుల కొరత లేదు
- అసత్య ప్రచారాలను నమ్మవద్దు

2లో

# మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

## డిప్యూటి సిఎం అభ్యర్థనతో సిఎం రేవంత్ అంగీకారం



ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు. 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1009.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటివరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు



**రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు**
**పండించిన ప్రతి గింజను కొంటున్నాం**
**రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి**

తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని




## రేవంత్.. భద్రాద్రి రాముడి సాక్షిగా ఇచ్చిన సంపూర్ణ రుణమాఫీ హామీ ఏమైంది?:

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు. "రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైంది? రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా? ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నారు



రేవంత్‌రెడ్డి? కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై రాజకీయంగా పోరాడండి.. రైతులపై కక్ష తీర్చుకోవద్దు. అన్నదాతల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదు" అని హరీశ్‌రావు అన్నారు.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

- 20నుంచి చేపట్టబోయే దీక్ష యథాతథం
- మణుగూరు పర్యటనలో కవిత స్పష్టీకరణ



2లో

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన




2లో

# సంపాదకీయం

## ‘సంఘ్’లో ఆ ధర్మాగ్రహం ఏదీ?

సంఘ్ పరివార్ అగ్ర నాయకుడు ఒకరితో నా మొట్టమొదటి ముఖాముఖీ సంభాషణ 1989లో జరిగింది. దివంగత అశోక్ సింఘాల్ (నాడు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు) పాల్గొంటున్న విలేఖర్ల సమావేశానికి నన్ను పంపించారు. రామ జన్మభూమి ఉద్యమం దేశాన్ని ఊపేస్తున్న రోజులవి. రామశిల పూజా కార్యక్రమం ద్వారా రామ భక్తులను వీహెచ్‌పీ సంఘటితం చేస్తోంది. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి ‘పవిత్ర’ ఇటుకలు, విరాళాలు ఇవ్వాలని దేశ ప్రజలకు వీహెచ్‌పీ ప్రభావశీలంగా విజ్ఞప్తి చేసింది.

అయోధ్యలో ఆలయ నిర్మాణానికై ప్రజల నుంచి సేకరిస్తున్న విరాళాలకు లెక్కలు సరిగ్గా నిర్వహిస్తున్నారా? అని ఆ పత్రికా గోష్ఠిలో సింఘాల్‌ను ప్రశ్నించాను. నా ప్రశ్నకు ఆయన వెన్వెంటనే తీవ్రంగా ప్రతిస్పందించారు. ‘ఇదేమి ప్రశ్న’ అని ఆయన తీక్షణ స్వరంతో నన్ను తిరిగి ప్రశ్నించారు. ‘కోట్లాది హిందువుల మనోభావాలతో మేము ఆటలాడుతున్నామని మీరు భావిస్తున్నారా?’ అని సింఘాల్ అన్నారు. ఆయన మాటల్లో ఆగ్రహమే కాదు, మనస్తాపమూ ధ్వనించింది. మత విశ్వాసాలను అడ్డుపెట్టుకుని తాము ఎటువంటి తప్పూ చేయబోమని, హిందువుల శ్రీరామ భక్తిని తాము నిష్కామంగా గౌరవిస్తామన్న భావోధృతి సింఘాల్ ప్రతిస్పందనలో ఉన్నది. ఈ కారణంగానే ఇంచుమించు నాలుగు దశాబ్దాలుగా ఆ మాటామంతీ నా మనసులో నిలిచిపోయింది. 1989లో ఏ ప్రశ్న అయితే సింఘాల్ ధర్మాగ్రహానికి కారణమయిందో ఇప్పుడు అదే ప్రశ్నను రామాలయ సంరక్షకులకు సంధిస్తున్నారు.

### గతంలో రైతుబంధు కోసం

## తిప్పించుకున్నారు

మొదటిపేజీ తరువాయి

అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్దాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం,జూలై10: సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత ’బాయిబాట’ రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ–2 ను సందర్శించారు. ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

మొదటిపేజీ తరువాయి

ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు.నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు ’100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను’ అని మంత్రి వివేక్ ప్రకటించారు.

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చట్టం



మొదటిపేజీ తరువాయి

**పారిశ్రామిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్**

రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి కోసం పలు సంస్థలకు రాయితీ ధరలపై భూముల కేటాయింపులు జరిపారు. తిరుపతి శ్రీసిటీలో మొండెలీజ్ ఇండియా చాక్లెట్ తయారీ యూనిట్ విస్తరణకు, చిత్తూరు జిల్లా కుప్పంలో అవెరాన్ ప్యానెల్స్ వుడ్ ప్యానెల్ తయారీ ప్రాజెక్టుకు, విశాఖపట్నంలో అదానీ ఫౌండేషన్ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు భూములు కేటాయించారు. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రాజెక్టుకు లీజు భూములు ఇచ్చేందుకు ఆమోదముద్ర వేశారు.

**గ్రామీణ మౌలిక వసతుల విస్తరణ**

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు నీటిని అందించేందుకు, బీరగానిపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులకు రూ.67.98 కోట్లతో పరిపాలనా ఆమోదం తెలిపారు. ఆప్ మార్క్‌ఫెడ్ సంస్థ తాజా వర్కింగ్ క్యాపిటల్ కింద రూ.1800 కోట్ల రుణం పొందేందుకు అనుమతించారు. ఈ నిధులను ధాన్యపు సేకరణ, విత్తన పంపిణీ వంటి రైతు సంక్షేమ కార్యకలాపాలకు వినియోగిస్తారని తెలిపారు.

**ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు**

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కేసుల త్వరితగతిన విచారణ కోసం యావత్ ఆంధ్రప్రదేశ్ అధికార పరిధి కలిగిన ఒక ప్రత్యేక కోర్టును విశాఖపట్నంలో జిల్లా సెషన్స్ జడ్జి స్థాయిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 16 పోస్టులను మంజూరు చేశారు. దీనితో పాటు హైకోర్టులో జిల్లా జడ్జి కేడర్‌లో ఒక రిజిస్ట్రార్ (కోర్ట్ అండ్ కేస్ మేనేజ్‌మెంట్) పోస్టును మంజూరు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## మంత్రి నారా లోకేష్




మొదటిపేజీ తరువాయి

**ద్వైపాక్షిక సంబంధాలు**

రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని భారత రాయబారి గౌరంగలాల్ దాస్ మాట్లాడుతూ భారత్, కొరియా మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో రాష్ట్ర స్థాయి సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. తయారీ, సాంకేతిక రంగాలలో ఆంధ్రప్రదేశ్ బలాలు కొరియా సామర్థ్యాలకు సరిపోలుతాయని పేర్కొన్నారు. కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ లీ మిన్–క్యోంగ్, సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఎస్. నరేంద్ర కుమార్ కూడా రెండు ప్రాంతాల మధ్య ఉన్న అనుకూలతలను వివరించారు.

**పెట్టుబడి అవకాశాలు**

ఏపీ ఐటీఈడసీ కార్యదర్శి భాస్కర్ కటమ్నేని రాష్ట్రంలోని పెట్టుబడి అవకాశాలపై సవివరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కొరియా పరిశ్రమలను ఆహ్వానించడానికి ఈ రోడ్‌షో ఒక మంచి వేదికగా నిలిచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, కొరియా పరిశ్రమల ప్రతినిధులు, వ్యాపార నాయకులతో కలిపి సుమారు 120 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 10 :**

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల ఎరువులను ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాల వారీగా నిల్వలను నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

**ఎరువుల లభ్యత**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాల వారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో తగిన బఫర్ స్టాక్‌ను ఉంచామని మంత్రి తెలిపారు. ఎక్కడైనా నిల్వలు తగ్గిన వెంటనే అదనపు ఎరువులను తరలించేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చాలా కంపెనీల నుంచి ఎరువుల స్టాక్‌ను వ్యవసాయ శాఖ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ గోదాముల్లో భద్రపరుస్తోందని, నిరంతరం అదనపు ర్యాకులు రాష్ట్రానికి చేరుతున్నాయని వివరించారు.

**సంకిలి ఘటనపై స్పందన**

విజయనగరం జిల్లా సంకిలి రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన ఘటనపై మంత్రి స్పందించారు. అక్కడ యూరియా పంపిణీ సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో అదనపు డిమాండ్ ఏర్పడిందన్నారు. వెంటనే సమీప కేంద్రం నుంచి అదనంగా 444 బస్తాల యూరియాను తెప్పించి అందుబాటులో ఉంచామని తెలిపారు. టోకెన్ విధానం, క్యూలైన్ ఏర్పాటు చేసి పంపిణీని క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు.

**రైతులకు భరోసా**

రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులు అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అవసరమైన ఎరువులను ప్రభుత్వం సమయానికి అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం రైతులకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.

## కువైట్‌లో జులై 19 వరకు పాస్‌పోర్ట్,

మొదటిపేజీ తరువాయి

కువైట్‌లో భారత ఎంబసీ కీలక అప్‌డేట్ ఇచ్చింది. జులై 19 వరకు భారతీయుల సాధారణ పాస్‌పోర్ట్, వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని, కేవలం అత్యవసర కేసుల్లో మాత్రమే సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఇందుకోసం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాన్సులర్ విభాగాన్ని సంప్రదించాలని పేర్కొంటూ కువైట్‌లోని భారత ఎంబసీ ఓ ప్రకటన విడుదల చేసింది.

ఈ సమయంలో తత్కాల్ పాస్‌పోర్ట్ జారీ, ఎన్ఆర్ఐ సర్టిఫికెట్లు, ఈ–వీసాలు, సివిల్ ఐడీ గడువు ముగుస్తున్న వారికి స్వల్పకాలిక పాస్‌పోర్ట్ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తామని పేర్కొంది. తాత్కాలిక ఆంక్షలు ఎత్తివేసే వరకు సాధారణ పాస్‌పోర్ట్, వీసా (ఐఅఝ) సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ఉండదని స్పష్టం చేసింది. తదుపరి ప్రకటన వచ్చేవరకు కువైట్‌లోని అన్ని ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్లు (×జూాజ) కూడా మూసివేసే ఉంటాయని తెలిపింది. ఇదిలాఉంటే, ఇటీవల యూఏఈలోనూ కొన్ని రోజులపాటు భారత్ పాస్‌పోర్ట్, వీసా, ఇతర సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోగా.. కొత్త సర్వీస్ ప్రొవైడర్‌కు కాన్సులర్ సేవలు మారినందునే ఆ అంతరాయం ఏర్పడినట్లు సమాచారం.

### పేపర్లు గాల్లోకి విసిరిన పిటిషనర్..

## సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన!

మొదటిపేజీ తరువాయి

సుప్రీం కోర్టు (ాబజూతీవఎవ జశీబత్తీ)లో శుక్రవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ జరుగుతుండగా.. పిటిషనర్ ఆగ్రహంతో తన కేసుకు సంబంధించిన పేపర్లు గాల్లోకి విసిరి దురుసుగా ప్రవర్తించడంతో అంతా షాక్‌కు గురయ్యారు. ఈ క్రమంలో కోర్టులో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ కె.వి.విశ్వనాథన్, జస్టిస్ ఆలోక్ అరాథేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపడుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

విచారణ సమయంలో తన కేసును స్వయంగా వాదించుకున్న పిటిషనర్ ‘లఖ్‌నవూ ఏసీపీపై ఎఫ్ఐఆర్ నమోదుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని ఆదేశిస్తున్నాను’ అని తొలుత వాదనలు ప్రారంభించాడు. దీంతో మీరు మాకు ఆదేశాలు ఇస్తున్నారా? అని న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్ ఆయన్ను ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ బదులిస్తూ.. ‘నావైపు నుంచి చెప్పాల్సింది ఇంతే. అన్నీ రికార్డులో ఉన్నాయి’ అని అన్నాడు. అనంతరం అతడు ఆగ్రహంతో తన కేసు పత్రాలను గాల్లోకి విసిరేయడంతో న్యాయమూర్తులు సహా కోర్టు రూమ్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ పిటిషనర్‌ను బయటకు పంపేశారు. ఈ ఘటనపై న్యాయస్థానం ఎటువంటి ప్రకటన చేయలేదు.

## పోలీసులను నమ్మితే..

### నాపైనే నిందలేశారు: ‘కరూర్’ ఘటనపై విజయ్

మొదటిపేజీ తరువాయి

“ఒక మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించినా సరే.. తన జీవితంలో ఎక్కడో ఓ చోట బాధాకరమైన క్షణాలను ఎదుర్కోక తప్పదు. నా రాజకీయ ప్రయాణంలో కరూర్ ఘటన (ఖుతీబతీ ీఖుఎజూవసవ) అలాంటిదే. ఆ తొక్కిసలాటలో ఎంతోమంది తల్లులు తమ బిడ్డలను కోల్పోయారు. దీనికి బాధ్యులెవరు? ఆ రోజు ర్యాలీకి రద్దీ ఎక్కువగా ఉందని పోలీసులకు అనిపించినప్పుడు మమ్మల్ని అలర్ట్ చేయాల్సింది. లేదా సమావేశాన్ని రద్దు చేయాల్సింది. వారికి అన్ని హక్కులూ ఉన్నాయి కదా..! కానీ, అవేవీ చేయకుండా వారు చోద్యం చూశారు. బహుశా అలా చేయమని వారిపై ఎవరి (నాటి డీఎంకే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ఒత్తిడైనా ఉండి ఉంటుంది. రద్దీని నియంత్రించగలరని నేను పోలీసులను నమ్మాను. కానీ, నా వల్లే మరణాలు జరిగాయని నాడు నాపై నిందలేశారు. ఘటన తర్వాత నేను పారిపోయానని ప్రత్యర్థులు నాపై బురదజల్లారు. కానీ, నేను పారిపోలేదు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా” అని విజయ్ అన్నారు. కరూర్ విషాదాన్ని తానెప్పటికీ మర్చిపోలేనని, మృతుల జ్ఞాపకార్థం పార్టీ తరఫున స్మారకాన్ని నిర్మిస్తానని సీఎం వెల్లడించారు.

ఈ సందర్భంగా తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఇటీవల జరిగిన ప్రయత్నాలపై విజయ్ స్పందించారు. ప్రజలు తనవైపే ఉన్నారని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా.. తమను అధికారంలో నుంచి దించలేరంటూ డీఎంకే– అన్నాడీఎంకేపై పరోక్ష విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాలు భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డాయని విజయ్ విమర్శించారు. తమ హయాంలో ప్రభుత్వ ఆఫీసుల్లో అవినీతి పేరే వినిపించదని తెలిపారు. ఒక్క పైసా కూడా లంచం తీసుకోకుండా.. నిజాయతీగా ప్రజలకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో గతేడాది సెప్టెంబరులో కరూర్ ఘటన జరిగిన సంగతి తెలిసిందే. విజయ్ ఎన్నికల ప్రచారం నిమిత్తం టీవీకే పార్టీ ఏర్పాటు చేసిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విజయ్.. అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారు. అన్నట్లుగానే.. నేడు అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## ఎన్ఐఏ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 10 :**

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.



సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో న్యాయ శాఖకు సంబంధించిన రెండు కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించినట్లు చెప్పారు.

**విశాఖలో ప్రత్యేక కోర్టు**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్ఐఏ కేసులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 ఎన్ఐఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 19 కేసులు విశాఖపట్నంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రం మొత్తం పరిధిగా ఉండేలా విశాఖలో జిల్లా, సెషన్స్ జడ్జి స్థాయిలో ఒక ప్రత్యేక ఎన్ఐఏ కోర్టును, 16 మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.

**కొత్త రిజిస్ట్రార్ పోస్టు**

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో జిల్లా న్యాయమూర్తి స్థాయికి చెందిన రిజిస్ట్రార్ (కోర్టు కేస్ అండ్ మేనేజ్మెంట్) పోస్టు సృష్టికి కూడా మంత్రివర్గ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ లభించిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, కేస్ ఫ్లో మేనేజ్‌మెంట్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు హైకోర్టు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించిందని వివరించారు.

**కేసుల తగ్గింపునకు వీలు**

ఈ కొత్త రిజిస్ట్రార్ పోస్టు ఏర్పడటం వల్ల జిల్లా న్యాయస్థానాలలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా సమీక్షించి, వాటి సంఖ్యను తగ్గించేందుకు వీలు కలుగుతుందని న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయవ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ ,ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని కోరింపు**

రాజన్న సిరిసిల్ల, జూలై 10 (ప్రజాదివాస్):

ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలు అందజేస్తామని ప్రకటించినప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదని అన్నారు. కొన్ని పాఠ్యపుస్తకాలు ఇంకా అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులోనూ పలు సమస్యలు కొనసాగుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం అందించడం కష్టంగా మారిందని చెప్పారు. కాబట్టి మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులతో బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నాయని విమర్శించారు. నర్సరీ స్థాయి నుంచే అధిక ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, ఎన్నికల హామీ మేరకు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా, జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు






మరియు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ముబారక్, మహేష్, నిఖిల్, అన్వేష్, రాహుల్, సాయి, శివ, వెన్నెల, అఖిల, స్నేహితతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

వీర్నపల్లి మండలం/ ప్రజాదివాస్ జూలై 10

ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం రోజున వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులకు






సూచించారు. ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆస్తి నేరాలు, చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

# వేములవాడ ఆర్డీవో కార్యాలయం ముందు భూ బాధితుడి నిరసన..

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్నారని ఆర్డీవో కార్యాలయ సిబ్బందిపై ఆరోపణలు!**

వేములవాడ /ప్రజాదివాస్ జూలై 10

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో కార్యాలయం ముందు ఓ బాధితుడు న్యాయం కోరుతూ నిరసనకు దిగాడు. తన భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను నెలల తరబడి పెండింగ్‌లో పెడుతూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ కార్యాలయం ముందే బైఠాయించాడు. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన ఒగ్గు రాజేశం అనే వ్యక్తికి సర్వే నంబర్ 245 లో 1.10 గుంటల భూమి ఉంది. ఈ భూమి రిజిస్ట్రేషన్ కోసం అతను గత కొన్ని నెలలుగా వేములవాడ ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. ఎంతకీ పని కాకపోవడంతో, బాధితుడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజావాణి'లో కలెక్టర్‌కు స్వయంగా దరఖాస్తు చేసుకున్నాడు. బాధితుడి సమస్యను పరిశీలించిన జిల్లా కలెక్టర్, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవో కార్యాలయానికి లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చినప్పటికీ, వేములవాడ ఆర్డీవో కార్యాలయ సిబ్బంది మాత్రం ఆ ఫైల్‌ను పక్కన పడేశారు. ఉన్నతాధికారి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, బాధితుడి పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితుడు ఒగ్గు రాజేశం ఆరోపించారు. అదే సర్వే నంబర్‌లో ఉన్న ఇతర వ్యక్తుల భూములకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసిన అధికారులు, తన భూమిని మాత్రం ఎందుకు ఆపారంటూ బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. దీనిపై కార్యాలయ సిబ్బందిని అడిగితే



బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తూ, తనను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన కన్నీరుమున్నీరయ్యాడు. కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయని ఆర్డీవో ఆఫీస్ సిబ్బంది తీరుపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తనకు న్యాయం చేయాలని బాధితుడు ఒగ్గు రాజేశం డిమాండ్ చేస్తున్నాడు.

# ముస్తాబాద్ లో ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ /జూలై 9 ప్రజా దివాస్



రాజన్నజిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం ముందర కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే కే మహేందర్ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన నాయకులు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ,ఆత్మ కమిటీ చెర్మెన్ కొండం రాజిరెడ్డి, రాష్ట్ర నాయకలు కనమెని చక్రదర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజేల రాజు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి ఆత్మ కమిటీ చైర్మెన్ కొండం రాజిరెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కోలనూరులో విషాదం.. గుండెపోటుతో మెరుగు శ్రీనివాస్ (45) మృతి

కోనరావుపేట మండలం /ప్రజాదివాస్ జూలై 10




కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్ (45) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం శుక్రవారం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి వీధిన పడింది. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, ఆర్థిక స్తోమత లేని ఆ పేద కుటుంబానికి ఇప్పుడు ఆసరా కరువైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండ్రిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సర్ పై ముస్తాబాద్‌లో బి ఆర్ ఎస్ పార్టీ బి ఎల్ ఏ ల సమావేశం

ముస్తాబాద్ /జూలై 9 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ బి ఎల్ ఏ ల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ పై ప్రక్రియ నేపథ్యంలో పార్టీ బి ఎల్ ఏ లు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పార్టీకి ఎలాంటి నష్టం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు, బి ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని ఓటరు జాబితా పరిశీలనలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ సమావేశంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు రాజన్న సిరిసిల్ల జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య , మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కొమ్ము బాలయ్య,సర్వర్ పాషా,ఏద్దండి నర్సింహా రెడ్డి ముస్తాబాద్ మండల పార్టీ నాయకులు, అన్ని గ్రామాల బి ఎల్ ఏ లు,ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



వేములవాడ /ప్రజాదివాస్ జూలై 10

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జులై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
11-07-2026

# భర్తను చంపిన భార్యను అరెస్టు చేసిన కోరుట్ల పోలీసులు

ప్రజాదివాస్

జూలై 09న గురువారం రోజు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్ పల్లి డిఎస్పి ఏ. రాములు నిన్న రాత్రి అల్లమయగుట్ట లో హత్యకు గురైన ఇప్ప కాశిరం హత్య పూర్వపురాలు గురించి వివరించడం జరిగింది. ఇప్ప కాశిరాం, 35 సంవత్సరాలు, అతను కోరుట్ల లోని అలమయ్య గుట్టకు చెందిన రజినితో గత 14 సంవత్సరాల క్రితం వివాహమైనది వారికి ఇద్దరు పాపలు ఒక బాబు కలరు.గత కొన్ని రోజుల క్రితం భర్త తో పాటు భార్య రజిని కూడా మద్యం తాగినది అని ఇద్దరి మధ్య గొడవ జరిగింది ఆ రోజు నుండి మద్యం తగిన విషయాన్ని మనసులో పెట్టుకొని భర్త కాశీరం ప్రతిరోజు మద్యం తాగి వచ్చి భార్య రజిని కొడుతూ పిల్లల్ని ఇబ్బంది పెడుతున్నారని అతని వల్ల తనకు తన పిల్లలకు ప్రతి విషయం లో ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని గత 20 రోజుల క్రితం తన భార్య రజిని భర్తను చంపాలని కర్రతో దాడి చేయగా తమ ఇంటి పక్కనవున్నా వారు వచ్చి అతనిని కాపాడి ఆసుపత్రికి తరలించి కాశీరాశీ ను బ్రతికించారు.మరల నిన్న తేదీ 8- 7- 2026 రోజున కాశీరాం తన కుటుంబ సభ్యులతో మధ్యాహ్నం చెట్ల పండగ వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి మళ్ళీ రాత్రి బయటకు వెళ్లినాడు. రజిని తన భర్తను చంపాలని ఆలోచనతోటి తన పిల్లలను ముందుగానే తన తల్లి గారింటికి పంపి మద్యం సేవించి ఇంటికి వచ్చిన భర్త తో ఉద్దేశపూర్వకంగా గొడవపడి నా అందాజ రాత్రి 11 గంటల 45 నిమిషాలకు సరిఅయిన సమయం గా భావించి కాశి రామని తన ఇంటిలోని రోకలిబండతో తలపై మరియు ఇతర చోట్ల బలంగా కొట్టగా తలపై తీవ్ర రక్త గాయాల వల్ల మృతులు కాశీరాం అక్కడికక్కడే చనిపోయినాడు. అనంతరం ఇంటి నుండి పారిపోయి అయ్యప్ప స్వామి ఆలయం వెనకాల



ఉన్న బంధువుల దగ్గర పడుకొని ఈరోజు పారిపోతుండగా నమ్మదగిన సమాచారంతో సీఐ,ఎస్ఐ వారి సిబ్బంది నిందితులను పట్టుకొని అదుపులోకి తీసుకొని హత్యకు ఉపయోగించినటు వంటి రోకలి బండను స్వాధీన పరుచుకోవడం జరిగినది.ఇట్టి దర్యాప్తులో నేరం రుజువు చేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అరెస్టు చేసిన సిఐ, ఎస్ఐ, లను డి.ఎస్.పి అభినందించడం జరిగింది.

# శివాలయం ప్రధాన పూజారికి డాక్టరేట్:

ప్రజాదివాస్

కొత్తగూడెం సాంస్కృతికం :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతి నగర్ శివాలయం ప్రధాన అర్చకులు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు మద్దిరాల ముక్తేశ్వర రావు కు అమెరికన్ యునైటెడ్ యూనివర్సిటీ పూదుచ్చేరి లోని కంభన్, కలైరంగం ఆడిటరియం లో పౌశీదర్ మరియు డైరెక్టర్ కె. వెంకటేశం చేతులమీదుగా డాక్టరేట్ ను ప్రధానం చేశారు. నలుబది సంవత్సరాల అనుభవం కలిగి ఉండి



భజన బృందాలను రెండు తెలుగు రాష్ట్రాలలో తయారుచేసి ఆధ్యాత్మికత వైపు నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఈయనకు సంగీతంలో 48 గంటలు హార్మోనియం ప్రదర్శన ఇచ్చినందుకు "హార్మోనియం విధ్వన్మని" బిరుదుతో సత్కరించారు. కాకినాడలో భజన పోటీలలో అద్భుతమైన న్యాయనిర్ణేతగా వ్యవహరించినందుకు కాకినాడ కమిటీ వారు " స్వర్ణ సింహా కంకణం" బహుకరించి సత్కరించారు "సువర్ణ సింహ తలాట సన్మాన" గ్రహీతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ యునైటెడ్ యూనివర్షిటీ బాధ్యులకు ముక్టేశ్వర్ రావు ధన్యవాదములు తెలిపారు. ముక్తేశ్వర్ రావు ను కొత్తగూడెం అర్చకులు, పుర ప్రముఖులు, శివ భక్తులు అభినందించారు

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

**- ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ.**

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్.**

ప్రజాదివాస్

రాష్ట్రంలోని అన్ని రంగాల హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు .. ఈరోజు జమ్మికుంట మండలం కోరపల్లిలో కరీంనగర్ జిల్లాకోఆపరేటివ్ హమాలి కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జమ్మికుంట మండల అధ్యక్షులు వంగ ఓదేలు అధ్యక్షతన జరిగింది. సమావేశానంతరం ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు దించేటప్పుడు అనేకమైనటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వీరికి ప్రమాద బీమా సౌకర్యం,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించే




విధంగా కార్మిక శాఖ ప్రభుత్వ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.వెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన రాష్ట్ర మహాసభలో కోఆపరేటివ్ హమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందని రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈనెల 12వ తేదీన కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ జిల్లా మహాసభ జరగనున్నాయని దీనికి కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు సెప్టెంబర్ లో కరీంనగర్ నగరం లో సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో జిల్లాలోని హామాలి కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోరపెల్లి యువ చైతన్య తాపీ సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్, అధ్యక్షులు కనకం కుమార్ ఉపాధ్యక్షులు బోయిని సమ్మయ్య, టీ నర్సింగరావు సలహాదారులు ఇల్లందుల చందు, బోయిని అంకుస్,లి పోచయ్య లతోపాటు దాదాపు 20 మంది కార్యకర్తలు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ ఆధ్వర్యంలో ఏఐటీయుసీలో చేరారు ఈ సమావేశంలో కోపరేటివ్ హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మచనపల్లి శ్రీనివాస్, యుగేందర్, గిరవేణి రాజు,తిక్క శ్రీధర్, గేల రాములు కే తిరుపతి, బండారి స్వామి బీర్ల నరేష్, పి రాజయ్య, పి. ఈరన్న, ఎల్ సుమన్,పిల్లి రాజు, పి ఐలయ్య, కిరణ్, బి.రాజు కార్మికులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా రాసమల్ల రాము నియామకం.



ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా భద్రాచలం పట్టణానికి చెందిన రాసమల్ల రామును నియమించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.నియామకం అనంతరం రాసమల్ల రాము మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన మెహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ అభివృద్ధికి కృషి చేస్తానని రాసమల్ల రాము పేర్కొన్నారు.

# విద్యార్థి నాయకుల పై పోలీసుల అత్యుత్సాహం సరికాదు.



**- పోలీసులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు.**

ప్రజాదివాస్

రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విద్యాసంస్థల బందుకు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చితే దానిని భగ్నం చేయుటకు ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి విద్యార్థి నేతలపై విచక్షణ రహితంగా దాడులకు పాల్పడడాన్ని సిపిఐ నగర సమితి తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రతి ఏటా ఏ విధంగా నిర్వహిస్తారో అదే విధంగా గీతాబావన్ చౌరస్తా నుండి బైక్ ర్యాలీకి సన్నతమవుతున్నటువంటి వామపక్ష విద్యార్థి నాయకులపై పోలీసులు అత్యుత్సాహంతో అడ్డుకొని ర్యాలీ నిర్వహించకుండా విచక్షణ రహితంగా వారిని పై పోలీసులుదాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ మంజూరు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ స్కూళ్లను మూసివేస్తుందని, ప్రభుత్వ టీచర్ నియామకాల ను చేయడం లేదనికాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నటువంటి విద్యాశాఖ పై పట్టు కోల్పోయాడని విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి వైఫల్యం చెందాడని ఇలాంటి నిర్బంధాలు ఎన్ని పాల్పడిన రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తారని వారు అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మన గడ సాగించలేదని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఐ ఉద్యమాలు చేస్తుందని అన్నారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నేతలను విడుదల చేయాలని వారిని అక్రమంగా అరెస్టు చేసి, విచక్షణ రహితంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

# తాండాలో వన్యప్రాణి మాంసం స్వాధీనం..



ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని దూప్‌సింగ్ తాండాలో అటవీశాఖ అధికారులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో వన్యప్రాణికి చెందిన మాంసం లభ్యమైన ఘటన కలకలం రేపింది.స్థానికంగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తాండాకు చెందిన గూగ్లోత్ పరశురాం ఇంట్లో వన్యప్రాణి మాంసం నిల్వ ఉంచినట్లు తెలిసిన నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఇంట్లో అనుమానాస్పదంగా ఉన్న మాంసాన్ని గుర్తించిన అధికారులు దానిని స్వాధీనం చేసుకుని పరిశీలన కోసం పంపించారు.స్వాధీనం చేసుకున్న మాంసం ఏ వన్యప్రాణికి చెందినదనే విషయంపై అధికారులు నిర్ధారణకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిసింది.ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ముస్తాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ ల సమావేశం





ప్రజాదివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఎ ల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నేపథ్యంలో పార్టీ బి ఎల్ ఏ లు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పార్టీకి ఎలాంటి నష్టం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు, బి ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని ఓటరు జాబితా పరిశీలనలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ సమావేశంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య , మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ,ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కొమ్ము బాలయ్య,సర్వర్ పాషా,ఏద్దండి నర్సింహా రెడ్డి ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని గ్రామాల బి ఎల్ ఏ లు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



ప్రజాదివాస్
వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అదనపు కలెక్టర్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందిస్తున్న చికిత్స గురించి అదనపు కలెక్టర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యంతో పాటు మందులు, భోజనం క్రమం తప్పకుండా అందించాలని, వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిలా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ జయంత్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి

- ఆర్థిక సంఘం నిధులు, వీబీజీ రాంజీని సద్వినియోగం చేసుకోవాలి
- తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పక్కాగా వసూలు చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సిరిసిల్లలో శిక్షణ






ప్రజాదివాస్
జిల్లాలోని ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఇల్లంతకుంట, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. నాలుగు రకాల చెత్త బుట్టలు ప్రదర్శనలో పెట్టారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ గ్రామ జనాభా, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో కనీస వసతుల కల్పన, గ్రామంలో మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతులు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల ప్రకారం వినియోగించాలని తెలిపారు. వీబీజీ రాంజీ కింద వివిధ పనులు చేసుకునే అవకాశం ఉందని, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్ ఇతర ప్రభుత్వ శాఖలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కింద గ్రామాభివృద్ధికి సంబంధించిన పథకాల వివరాలు తెలుసుకొని దానికి అనుగుణంగా తమ గ్రామంలో పనులు చేసుకోవాలని తెలిపారు. వీబీ జీ రాంజీ కింద ప్రతి వర్షం నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర పనులు చేసుకోవచ్చని తెలిపారు. శ్రీ నిధి కింద స్వయం ఉపాధి పథకాలు అమలు చేసే అవకాశం ఉందని వివరించారు. గ్రామంలోని నీటి ట్యాంకును శుభ్రం చేయించాలని, మురుకు కాలువలు నిత్యం శుభ్రం చేయించాలని, నీటి సరఫరాను చేయించాలని, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని ఆదేశించారు. వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు టైఫాయిడ్, డెంగ్యూ నియంత్రణ సాధ్యమని వెల్లడించారు.సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి ఇంట్లో మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించేలా చూడాలని గ్రామ స్థాయి అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని నిల్వ నీటిని పారబోయాలని సూచించారు. వర్షం కురిసిన మరుసటి రోజు సైతం నీరు నిలువ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి నాలుగు రకాల చెత్త బుట్టలు ఇవ్వాలని, దానికి అనుగుణంగా చెత్తను సేకరించాలని తెలిపారు. మంచినీటి లోనే డెంగ్యూ దోమలు పెరుగుతాయని తెలిపారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని ఆదేశించారు. గ్రామంలోని ఫాగింగ్ మిషన్ తో నిత్యం అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయించాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించే వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అయినా తీరు మారకపోతే జరిమానా విధించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు వివిధ గ్రాంట్లు గ్రామపంచాయతీ అభివృద్ధి, వివిధ పనులకు మంజూరు అవుతాయని వెల్లడించారు. గ్రామపంచాయతీ సైతం తమ పరిధిలోని అన్ని ఇళ్ల నుంచి ఇంటి పన్ను వసూలు చేయాలని, అన్ని వ్యాపార సముదాయాల నుంచి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో నేపథ్యంలో వర్షపాతం తక్కువ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీనికి అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు సూచన మేరకు రైతులు పంటలు సాగు చేసేలా సూచనలు చేయాలని పేర్కొన్నారు. స్వల్ప కాలిక పంటలు కూరగాయలు, పప్పు ధాన్యాలు,ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

- 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు
- అధికారం చేపట్టే రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యాశాఖ మంత్రి నియమించర
- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్




ప్రజాదివాస్
ముస్తాబాద్ మండల జూలై 10: రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముస్తాబాద్ లో విద్యాసంస్థల బంధు విజయవంతంగా అయ్యింది. ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రైవేట్, ప్రభుత్వ,పాఠశాలలు, మరియు కళాశాలలు, బందు అనంతరం ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ - రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టినట్టు వివరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 10,500వేల కోట్లకు పైగా ఉన్న వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ఫ్ నాటే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు నీరిటి పూర్ణచంద్ నల్ల అక్షయ్ బందల అమర్ బోదాసు శివ బన్నీ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

ప్రజాదివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పర్ష హనుమండ్లు మాట్లాడుతూ ఆయన ఆ భగవంతుని దయ కృపాకటాక్షాలు ఉండాలని మంచి ఆరోగ్యం కలగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్ష హనుమాన్లు మాజీ మండల అధ్యక్షుడు అమిద్ భాస్కర్ శ్రీనివాస్ భాస్కర్ శ్రీనివాస్ గౌడ్ లక్కం నాంపల్లి వేషాల వెంకటి వివిధ గ్రామాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# పిల్లలకు పనులు నేర్పించడం ఎందుకు ముఖ్యం

ప్రజాదివాస్

**చదువు ఒక్కటే ముఖ్యం కాదు, ఇంట్లో చిన్న చిన్న పనులు నేర్చుకోవడం కూడా చాలా అవసరం" అని నొక్కి చెప్పారు.**

**దీనివల్ల కలిగే ప్రయోజనాలు**

**- జీవిత నైపుణ్యాలు**

కేవలం చదువు మాత్రమే పిల్లల భవిష్యత్తును నిర్ణయించదు. ఇంట్లో వంట చేయడం, కూరగాయలు కోయడం, లేదా పాత్రలు కడగడం వంటి ప్రాథమిక పనులు పిల్లలకు జీవితం పట్ల అవగాహనను కలిగిస్తాయి.

**- క్రమశిక్షణ :**

ఒక కూరగాయను కోసి, వండి, అది భోజనం గిన్నెలోకి రావడానికి వెనుక ఎంత పెద్ద ప్రక్రియ ఉందో పిల్లలకు అర్థమవుతుంది. ఇది వారికి సహనాన్ని, పని పట్ల గౌరవాన్ని నేర్పిస్తుంది.

**- లక్ష్య సాధన**

ఒక పెద్ద లక్ష్యాన్ని సాధించాలంటే, దాన్ని చిన్న చిన్న అడుగులుగా విభజించుకోవాలి. ఇంటి పనులు పిల్లలకు ఈ "చిన్న అడుగుల" విలువను నేర్పిస్తాయి. చిన్న పనులు పూర్తి చేయడంలో వచ్చే సంతృప్తి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పెద్ద లక్ష్యాలను చేరుకునేలా ప్రేరేపిస్తుంది.

**- సంబంధాల బంధం**

చాలా మంది తల్లిదండ్రులు "నువ్వు చదువుకో చాలు, ఏ పనీ చేయొద్దు" అని చెబుతుంటారు. కానీ, ఇలాంటి ధోరణి వల్ల పిల్లలు రేపు పెద్దయ్యాక ఇతర బాధ్యతలను మోయలేక, రిలేషన్షిప్ సమస్యలను ఎదుర్కొని విడిపోయే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. పనిలో పాలుపంచుకోవడం వల్ల ఒకరికొకరు సహాయం చేసుకోవడం మరియు బాధ్యతాయుతంగా ఉండటం అలవడుతుంది.

**- సబ్‌కాన్షియస్ మైండ్**

మనం మాటల ద్వారా నేర్పించే దానికంటే, పనుల ద్వారా నేర్చుకునే విషయాలు పిల్లల సబ్‌కాన్షియస్ మైండ్ (అంతర్లీన మనస్సు)లో బలంగా ముద్రించబడతాయి. పని చేయడం వల్ల వచ్చే క్రమశిక్షణ, ఓర్పు మరియు సృజనాత్మకత వారి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. పిల్లలకు చిన్నప్పటి నుండే బాధ్యతలు నేర్పించడం వారి భవిష్యత్తుకు పునాది వంటిది. నవీన్ నడిమింటి వైద్య నిలయం వారు కూడా పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం మరియు వ్యక్తిత్వ వికాసం గురించి కొన్ని ముఖ్యమైన సూచనలు అందిస్తుంటారు.

**- శారీరక శ్రమ - ఆరోగ్యానికి మూలం:**

నేటి కాలంలో పిల్లలు ఎక్కువగా ఫోన్లు, కంప్యూటర్లకే పరిమితం అవుతున్నారు. ఇంట్లో చిన్న చిన్న పనులు (ఉదాహరణకు: మొక్కలకు నీళ్లు పోయడం, ఇల్లు సర్దడం) చేయడం వల్ల..

**- శారీరక ధృడత్వం :**

పిల్లల్లో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది మరియు ఊబకాయం వంటి సమస్యలు రావు.

**- కండరాల సమన్వయం :**

చిన్న పనులు చేయడం వల్ల వారి చేతులు, కళ్ళ మధ్య సమన్వయం పెరుగుతుంది.

**- ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు:**

వంట గదిలో తల్లిదండ్రులకు సహాయం చేయడం వల్ల..ఆహారం ఎలా తయారవుతుందో తెలుస్తుంది. దీనివల్ల వారు జంక్ ఫుడ్ కంటే



ఇంట్లో వండే పౌష్టికాహారం పట్ల ఆసక్తి చూపిస్తారు. ఆహారం వృధా చేయకూడదనే స్పృహ కలుగుతుంది.

**- వయస్సుకు తగిన పనులు :**

పిల్లల వయస్సును బట్టి వారికి పనులు అప్పగించాలి. మరీ కష్టమైనవి కాకుండా వారు చేయగలిగేవి ఇవ్వాలి.

**- ప్రోత్సాహం:**

వారు చిన్న పని చేసినా మెచ్చుకోవాలి. దీనివల్ల వారు మరిన్ని బాధ్యతలు తీసుకోవడానికి ఉత్సాహం చూపిస్తారు.

**- ఆదర్శంగా ఉండండి :**

తల్లిదండ్రులు కూడా పనులు చేస్తూ ఉంటే, పిల్లలు మిమ్మల్ని చూసి సులభంగా నేర్చుకుంటారు. పిల్లలను ఒక క్రమ పద్ధతిలో పెంచడం వల్ల వారు భవిష్యత్తులో ఎటువంటి ఒత్తిడినైనా తట్టుకోగల మానసిక స్థైర్యాన్ని పొందుతారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**- 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**- మల్లారపు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

ప్రజాదివాస్

ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించినప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో కూడా అనేక సమస్యలు కొనసాగుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం కష్టంగా మారిందన్నారు. కాబట్టి మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని, పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నాయని విమర్శించారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ, నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా, జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే




ఉన్న పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని కోరారు. జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు మరియు సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ముబారక్, మహేష్, నిఖిల్, అన్వేష్, రాహుల్, సాయి, శివ, వెన్నెల, అఖిల, స్నేహిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

6

# 85 లక్షల మంది ఆర్ఎంపీ-పీఎంపీ గ్రామీణ వైద్యుల ఆశాకిరణం డా. ఎస్.కె. శర్మ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ప్రజాదివాస్


దేశంలోని గ్రామీణ ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తూ, ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన 85 లక్షల మంది ఆర్ఎంపీ-పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల సాధనకు తన గొంతును వినిపిస్తూ, భారత ప్రభుత్వాన్ని ఆర్ఎంపీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి వినతిపత్రం సమర్పించిన పీసీఎంఏ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా. ఎస్.కె. శర్మ గారికి మా హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు.



గ్రామీణ వైద్యులను కేవలం వైద్యులుగానే కాకుండా, లక్షలాది కుటుంబాల జీవనోపాధికి ఆధారంగా భావించి, వారి భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న మీ సేవాభావం నిజంగా ఆదర్శనీయం. ఆర్ఎంపీ--పీఎంపీ వైద్యులకు చట్టబద్ధ గుర్తింపు, శిక్షణ, ధ్రువీకరణ మరియు గౌరవప్రదమైన స్థానం కల్పించాలనే మీ సంకల్పం త్వరలోనే ఫలించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీ నాయకత్వం మాకు ధైర్యం... మీ పోరాటం మాకు ఆశ... మీ సేవలు మాకు స్ఫూర్తి. ఆర్ఎంపీ--పీఎంపీ వైద్యులందరి హృదయాల్లో మీరు ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మీ సేవలకు శిరసావహించి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# గౌరారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సిద్ధిపేట అదనపు డి.సి.పి కుశాల్కర్

ప్రజాదివాస్



ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, విధుల నిర్వహణ, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, విధుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించడం, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, కేసుల దర్యాప్తులో నాణ్యతను మరింత మెరుగుపరచడం, అలాగే సిసిటీఎన్ఎస్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. దొంగతనాలు మరియు ఇతర నేరాల నివారణకు రాత్రి గస్తీని మరింత పటిష్టం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అదనపు డీసీపీ కుశాల్కర్ సూచించారు. అలాగే, గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరారం హైవేపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అవి నిరంతరం పనిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సి.ఐ డి. రవిరాజు మరియు గౌరారం ఎస్.ఐ జె. ఆరోగ్యం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖులు



ప్రజాదివాస్

కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం రఘుపతి అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబం నిరుపేద కావడంతో ఉండడానికి ఇల్లు లేక స్థలం లేక చాలా దీన అవస్థలో కుటుంబం ఉండగా మానవత దృక్పథంతో అంత్యక్రియలకు రసూలాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి అనూష గౌడ్ 5000 రూపాయలు, తపస్ పల్లి సర్పంచ్,పుట్ట కనకరాజు 5000 రూపాయలు, అయినాపూర్ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ 2000 రూపాయలు, అయినాపూర్ మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్ గౌడ్ 3000 రూపాయలు రసులాబాద్ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్ 2000 రూపాయలు ఐనాపూర్ గ్రామ కార్యదర్శి రాజు 1000 రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి కొండంత ధైర్యం అందించి అంతక్రియలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందజేసిన వారికి తెలంగాణ సాంస్కృతిక సారథి పిన్నింటి రత్నం, నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు, కవి గాయకులు పిల్లుట్ల శ్యాంసుందర్, సాయిలు,పరశురాములు, కృతజ్ఞతలు తెలియజేశారు,

# ఏడో వార్డులో డ్రైడే -ఫ్రైడే కార్యక్రమం.

**కౌన్సిలర్ పోతిగంటి ప్రసాద్ గౌడ్.**



ప్రజాదివాస్

చేర్యాల పట్టణం 7వ వార్డులో మైసమ్మ దేవి, శుభోదయ స్కూల్ రోడ్డు లో"డ్రై డే -ఫ్రై డే" కార్యక్రమంలో కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునివ్వడం జరిగింది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా పాత టైర్లు కొబ్బరి బోండాలు పాత కూలర్లు నీరు నిలవకుండా చూసుకోవాలని,దోమలు పెరగకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ బుర్ర అన్నపూర్ణ అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలి
- రాణే మద్రాస్ లిమిటెడ్ యూనియన్ సమావేశంలో
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు

ప్రజాదివాస్

పెట్టుబడుదారులకు లాభాలు పెంచుకునే విధంగా, కార్మికులను బానిసలుగా మార్చి మోసానికి గురిచేసే లేబర్ కోడులను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని, రాష్ట్రంలో కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని రానే మద్రాస్ లిమిటెడ్ యూనియన్ కార్యవర్గ సమావేశం పరిశ్రమలో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ పెట్టుబడిదారులకోసం లేబర్ కోడ్లను తెచ్చిందని అన్నారు. నూతన లేబర్ కోడులని పారిశ్రామిక సంబంధాల కోడు లో కార్మికుల యొక్క భేరసారాల శక్తి లేకుండా పోతుందని, యజమాన్య సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. కార్మిక గుర్తింపు ఎన్నికల్లో 50% మించి ఓట్లు రావాలని, లేనిచో యజమాన్యం అన్ని యూనియన్ల నుంచి కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని బయట వారికి అవకాశం ఉండదని అన్నారు, యూనియన్ గుర్తింపును, వేతన ఒప్పందాలను, పొడిగించుకునే విధంగా రూపొందించాలని అన్నారు. కార్మికుల భవిష్యత్తు ప్రమాదకరంగా ఉంటుందని పిఎఫ్ లో కోత విధించడం జరిగిందని, శాశ్వత ఉద్యోగ స్థానంలో కాంట్రాక్టు నిమ్స్ క్యాజువల్ ఫిక్స్ టైము పేరుతో ఉద్యోగాలు భర్తీ చేసి కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. వృత్తి భద్రత ఆరోగ్యం కోడులో పరిశ్రమను భద్రత యజమానియాలకు వదిలేసిందని అన్నారు. ప్రస్తుతం అనేక చట్టాలు ఉన్న పరిశ్రమలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని వేలాది మంది కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం కనీస వేతనాలు అమలు జరగడం లేదని వేతనాలకోడులో కనీస వేతనం, బోనస్, వేతనం కూడిన సెలవు లు అమల్లో మోసాలు ఉన్నాయని అన్నారు. నిజవేతనం, (ఫేర్వెజ్), సమాజంలో గౌరవం బతికే విధంగా వేతనం (లివింగ్ వేజ్ ) అంశాలు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 16000 సమగ్రంగా నిర్ణయించలేదని రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహా వేతనాలు అమలు చేయాలని,




పెరుగుతున్న గృహ అవసరాలు, ఇంటి కిరాయి, వైద్యము, విద్య ఖర్చులు పెద్ద మొత్తంలో పెరిగాయని 15 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సూత్రాలను పాటించకుండా వేతనాలను నిర్ణయం జరిగిందని అన్నారు. రైతాంగం కార్మికులు ఉపాధి హామీ కార్మికులు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టలు రద్దుచేసి పథకాలు రూపొందించడం జరిగిందని కార్మికులు రైతాంగం ఉపాధి హామీ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, బండ్ల స్వామి, బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రావు రాజగోపాల్, రంగారెడ్డి, స్వామి, మల్లయ్య, రవికుమార్, శ్రీనివాస్, విమల తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

- పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది : ఎమ్మెల్యే జారే

ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో మరో పేద కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం చేయూతనందించింది. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు శుక్రవారం నాలుగో వార్డులో నివాసముంటున్న బొంత వెంకటేశ్వరరావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కును ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బొంత వెంకటేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ఆ కుటుంబానికి కొంత ఊరట లభించిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యంత ఉపయుక్తమైన సంక్షేమ పథకమని పేర్కొన్నారు. ప్రమాదాలు, అనారోగ్యం, అత్యవసర వైద్య చికిత్సల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం అందేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని వివరించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రజల నుంచి వచ్చే వినతులను పరిశీలించి, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను వేగంగా పంపించి లబ్ధిదారులకు త్వరితగతిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,



అర్హులైన వారు ప్రజాప్రతినిధులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించి ప్రభుత్వ సహాయాన్ని పొందాలని సూచించారు. చెక్కు అందుకున్న బొంత వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ కట్టా సింధుజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్ బాబు, వేల్పుల సత్యనారాయణ, గుజ్జుల ఆనంద్, బొంత రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ గ్రామాన్ని సందర్శించిన గజ్వేల్ వైద్య బృందం

- "పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష" - సర్పంచ్ పోసానిపల్లి రాజు

ప్రజాదివాస్

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గజ్వేల్ డివిజన్ ఎపిడమిక్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య బృందం ప్రాథమిక పాఠశాల నుండి గ్రామ బొడ్రాయి వరకు, అంగన్వాడి కేంద్రం నుండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ వరకు, గ్రామపంచాయతీ నుండి రేషన్ షాపు వరకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, మురికి నీటి నిల్వలు, దోమల నివారణ చర్యలపై గ్రామ ప్రజలకు ఆరోగ్య విద్య బోధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోసానిపల్లి రాజు మాట్లాడుతూ "పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష" అన్నారు. ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు, చెత్తాచెదారం లేకుండా



చూసుకోవాలని, దోమలు రాకుండా మెష్ జాలీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. "దోమకాటు ప్రాణానికే ముప్పు" అని హెచ్చరించిన ఆయన, గత సంవత్సరం గ్రామంలో డెంగ్యూతో ఇద్దరు యువకులను కోల్పోయామని, ఈ ఏడాది అలాంటి పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కూలర్లు, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, వేడి ఆహారం,



శుభ్రమైన నీరు, ఉతికిన దుస్తులు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, గజ్వేల్ డిప్యూటీ ఆఫీస్ సిహెచ్ఓ యాదగిరిరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ మల్లికార్జున్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్ ఉమారాణి, పంచాయతీ సెక్రటరీ ఉప్పల భానుచందర్, శానిటేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన మండల విద్యాధికారి ఎన్. శంకర్

ప్రజాదివాస్

సదాశివపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను మండల విద్యాధికారి ఎన్. శంకర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ





అమలును పరిశీలించారు. వంటశాల, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం బాలికల మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి సౌకర్యం, నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, అన్వయించడం వంటి అభ్యసన నైపుణ్యాలను పరీక్షించారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులతో సమావేశమైన ఎన్. శంకర్ విద్యార్థుల అభ్యసన స్థాయిలను మరింత మెరుగుపరచడం, మరుగుదొడ్ల నిర్వహణలో పరిశుభ్రత పాటించడం, మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం కొనసాగించడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన మండల విద్యాధికారి, గుర్తించిన లోటుపాట్లను వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

# సదాశివపేటలో డివైఎఫ్ఐ - ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం

- విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్




ప్రజాదివాస్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి--యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపేటలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు అందకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులతో పాటు మండల విద్యాధికారులు (ఎంఈవోలు), జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవోలు) వంటి కీలక పోస్టులు కూడా పెద్దఎత్తున ఖాళీగా ఉండడం వల్ల విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. వెంటనే అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, పట్టణ నాయకులు శ్రీకాంత్, నవీన్, రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు 74వ జయంతి వేడుకలు





ప్రజాదివాస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు 74వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వారి కుమారుడు, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వివేకానంద నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వీ.ఎన్.ఆర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని, తన తండ్రి స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వీఎన్ఆర్ మరియు వి.ఆర్.ఆర్ అభిమానులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, "స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు ప్రజాసేవనే పరమావధిగా భావించి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత. యువత సమాజ సేవను లక్ష్యంగా చేసుకుని ఆయన చూపిన మార్గంలో నడవాలి. వారి సేవలు, విలువలు మరియు ఆదర్శాలు చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, కాలనీ ప్రముఖులు, అభిమానులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావుకి ఘన నివాళులు అర్పించారు.

# మేనేజర్ ప్రవీణ్ రావుకు సన్మానం



ముస్తాబాద్ /జూలై 9 ప్రజా దివాస్

కేడిసిసి బ్యాంక్ ముస్తాబాద్ మేనేజర్ సురభి ప్రవీణ్ రావు బదిలీ పై వెళు_నందున పోతుగల్ పాక్స్ డైరెక్టర్లు కట్ట బాపురావు ,గన్నె నర్సింలు మరియు సెక్రెటరీ జంగ కృష మరియు పాక్స్ ముస్తాబాద్ సెక్రెటరీ ముద్దం భార్గవ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముస్తాబాద్ కేడిసిసి బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# నా కెరీర్‌లోనే ఇది సవాలు: 'మైసా'పై రష్మిక పోస్ట్



విభిన్న పాత్రల్లో నటిస్తూ.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రష్మిక తాజాగా ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఆమె నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' చిత్రంలో ఎంతో కష్టమైన అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. భారత చలనచిత్రరంగంలో ఏ హీరోయిన్ ఇప్పటి వరకూ ఇలాంటి అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్స్ చేయలేదని టీమ్ తెలిపింది. దీంతో ఈ సన్నివేశం చేసిన తొలి నటిగా రష్మిక నిలిచారు. దీనిపై రష్మిక పోస్ట్ పెట్టారు. "నేను కొద్దిరోజులుగా సోషల్ మీడియాకు దూరంగా ఉన్నానని తెలుసు. కానీ ఆ సమయంలో మేమంతా ఈ సీక్వెన్స్‌లో నిమగ్నమై ఉన్నాం. నా కెరీర్‌లో నేను చేసిన వాటిలోకెల్లా ఇది అత్యంత సవాలుతో కూడినది. దీని కోసం చాలా కష్టపడ్డాం. కానీ ఈ అనుభవం నాకెంతో ఉత్సాహాన్నిచ్చింది" అని తెలిపారు. ఈ ప్రమాదకరమైన పోరాట ఘట్టాన్ని తను డూప్ లేకుండా స్వయంగా చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. నీటి అడుగున సాగే అత్యంత క్లిష్టమైన ఈ యాక్షన్ సీక్వెన్స్‌ని ఆమె రెండు రోజుల పాటు దాదాపు 20గంటలు నీటిలో ఉండి పూర్తి చేసిందని తెలిపింది. భారతీయ చలనచిత్ర రంగంలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, సినిమాలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఘట్టంగా ఇది నిలుస్తుందని చిత్ర బృందం భావిస్తోంది. త్వరలోనే 'మైసా' టీజర్ విడుదల కానుంది.

# అఖిల్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పిన సమంత.. బ్లాక్‌బస్టర్ సినిమా అంటూ పోస్ట్




మూడేళ్ల విరామం తర్వాత 'లెనిన్'తో పలకరించారు హీరో అఖిల్. ఈ నేపథ్యంలో టీమ్‌కు సమంత ఆల్ ది బెస్ట్ చెప్పారు. అఖిల్ హీరోగా మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'లెనిన్'. నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా (Lenin) పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో టీమ్‌ను ట్యాగ్ చేస్తూ సమంత పోస్ట్ పెట్టారు. "లెనిన్ చిత్రబృందానికి.. ప్రత్యేకంగా అఖిల్‌కు ఆల్ ది బెస్ట్. ఇప్పటికే బ్లాక్‌బస్టర్ అనే టాక్ వినిపిస్తోంది" అంటూ సినిమా ట్రైలర్‌ను పంచుకున్నారు. ఇటీవల సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా హిట్ అయిన నేపథ్యంలో అఖిల్ ఓ ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. ఆ కాన్సెప్ట్ తనకెంతో నచ్చిందని.. మంచి ఇంటికి కోడలిగా వెళ్లి.. వాళ్లందరితో బంగారం అనిపించుకోవాలనే అంశంతో పాటు, పవర్‌ఫుల్ యాక్షన్ చూపించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని తెలిపారు. ముఖ్యంగా ఒక మహిళ పాత్రతో ఆ స్థాయి యాక్షన్ సీన్స్ చేయించడం అద్భుతమని.. సమంత తన పాత్రలో చాలా బాగా నటించారని కొనియాడారు.

# అప్పటి నుంచి పుచ్చకాయ తినడం మానేశా: కాజల్

ఆహార కల్తీ ఎన్నో జబ్బులకు కారణమవుతోందని సినీ నటి కాజల్ అన్నారు. చాలా మంది యువతులు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడీ అంశాన్ని 'ది ఇండియా స్టోరీ' సినిమాతో ఆమె తెరపైకి తీసుకురాబోతున్నారు. చెట్టన్ డీకే తెరకెక్కించిన ఈ చిత్రం జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా కాజల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. "కథ కోసం రీసర్చ్ చేయగా చాలా విషయాలు బయటపడ్డాయి. అవి చూసి షాకయ్యా. ప్రస్తుతం ప్రతి ఇంట్లో క్యాన్సర్ సాధారణమైపోయింది. ఇటీవల ఓ కేసు గురించి విని పుచ్చకాయ తినడం మానేశా" అని కాజల్ చెప్పారు



# 'జననాయగన్'.. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులివే..



'జననాయగన్'.. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులివే..

విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' ఎట్టకేలకు సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ఏడు నెలల తర్వాత బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 12 మార్పులు చేయాలని సూచించింది. మూడు గంటల నిడివితో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

సెన్సార్ సూచించిన మార్పులివే..

- విజయ్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (TVK) ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను తొలగించాలి.
- 'అంబేద్కర్ చట్టం' అనే డైలాగ్‌ను 'TVK చట్టం'గా మార్చాలి.
- ఓ పుస్తకం కవర్‌పై అంబేద్కర్ ఉన్న విజువల్స్‌ను సవరించాలి.
- భారత జాతీయ జెండా కింద పడుతున్నట్లు ఉన్న ఒక కీలకమైన షాట్‌ను పూర్తిగా తొలగించాలి.
- సినిమాలో 'రంగనాథర్', 'ఓం' అనే పదాలతో పాటు 'ఆపరేషన్ మేలుహో' వివరణలో వచ్చే 'న్యూ ఇండియా' అనే పదాన్ని మ్యూట్ చేయాలి.
- ఒక చిన్నారిని తగలబెడుతున్నట్లు ఉన్న విజువల్స్‌ను తొలగించి వేరే విజువల్స్ రీప్లేస్ చేయాలి
- 'షీలా రాణి' అనే పేరు ఎక్కడ వచ్చినా మార్చాలి.
- సద్దాం హుస్సేన్ ఉరితీతకు సంబంధించిన డైలాగ్‌ను కూడా మ్యూట్ లేదా రీప్లేస్ చేయాలి.
- వీటితో పాటు కొన్ని సన్నివేశాల్లో వచ్చే పదాలను మ్యూట్ చేయాలి.

హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమ కోసం విజయ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జులై 24న 'జన నాయగన్' థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించిన ఈ సినిమాలో మమితా బైజు కీలక పాత్ర పోషించారు.

# వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' రిలీజ్ డేట్ ఫిక్స్

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా రూపొందుతున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. మేర్లపాక గాంధీ దర్శకుడు. రితికానాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోంది. తాజాగా ఓటీటీ డీల్ కూడా పూర్తవడంతో ఈ మూవీ విడుదలకు సిద్ధమైంది. ఆగస్టు 7న 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. 'ఇండో - కొరియన్ హారర్ కామెడీ చిత్రమిది. థ్రిల్‌నీ, హాస్యాన్నీ మేళవిస్తూ మంచి స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు మేర్లపాక గాంధీ. వరుణ్ తేజ్ ఓ విభిన్నమైన పాత్రలో కనిపిస్తారు' అని సినీ వర్గాలు తెలిపాయి.



# జోడీ కుదిరింది



రామ్ పోతినేని హీరోగా నటిస్తూ... స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న తొలి చిత్రం ఇప్పటికే మొదలైంది. కృష్ణ పోతినేని నిర్మిస్తున్న ఈ సినిమా హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. కానీ, ఇందులో రామ్ సరసన నటించే నాయిక ఎవరన్నది ఇంకా ప్రకటించలేదు. గతంలో ఈ పాత్ర కోసం శ్రీనిధి, కయాదు తదితర పేర్లు వినిపించగా.. ఇప్పుడీ అవకాశం సంయుక్తా మేనన్‌కి దక్కినట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. త్వరలోనే దీన్ని అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఓ విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో రామ్.. వీరా అనే సరికొత్త పాత్రలో అలరించనున్నారు. ఇది ఆయన కెరీర్‌లోనే అత్యంత సవాల్‌తో కూడిన పాత్రని చిత్ర వర్గాలు తెలిపాయి.